
ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శనివారం 13, మే 2023 8 పేజీలు

## గ్రూప్-1 పరీక్షను, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జూన్ 11వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతవరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

2 లో..



## పదవతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లాకు మొదటి స్థానం

-సరస్వతి దేవి కొలువై ఉన్న నిర్మల్ జిల్లాను ముందు వరుసలో ఉంచినందుకు అభినందనలు -మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు, శుక్రవారం విజయోత్సవ అభినందన సభను స్థానిక రవి హైస్కూల్లో ఏర్పాటు చేసిన సందర్భంగా అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లో ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి, ఎస్పి ప్రవీణ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావిం చారు.

2 లో..

## ఔషధ గుణాలు కలిగిన ఆరోగ్య ప్రధాయిని నీరా

-బార్లు, బీర్లకు దూరం, నీరా వైపు యువత ఆకర్షణ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణలో అబ్కారీ శాఖ నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్న తరుణంలో యువతలో దీనిపై క్రేజ ఏర్పడింది. యువత ఒకప్పుడు పబ్బుల్లో, బార్లలో వేడుకలు జరుపుకునే పద్ధతి స్వస్తి పలికి తాటి, ఈత వనాల్లోకి మారారు. చేయనున్న తరుణంలో యువతలో దీనిపై క్రేజ ఏర్పడింది. యువత ఒకప్పుడు పబ్బుల్లో, బార్లలో వేడుకలు జరుపుకునే పద్ధతి స్వస్తి పలికి తాటి, ఈత వనాల్లోకి మారారు. దీనికి కారణం అహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి రమణీయత మధ్యన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని పొందుతున్నారు.

వివరాలు 2 లో..

## జిల్లాలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించాలి

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు జరగనున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావ అన్నారు.

## కేసుల దర్యాప్తులో మరింత నాణ్యత పాటించాలి

... కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతీ విషయాన్ని కూలంకషంగా పరిశోధన ఫైనల్ చేయాలి

.. రౌడీలు, కేడీలు సస్పెక్ట్‌ల యొక్క కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలి

... పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పి సురేష్ కుమార్



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయి పెండింగ్‌లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి సత్వర పరిష్కారంకు బాధ్యతగా కృషిచేయాలని జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పి నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించి ఓల్డ్ యూ.ఐ గ్రేవ్ కేసులు, ఎస్సీ,ఎస్టీ కేసులు, కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వహించారు.

## జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



-జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కేసుల దర్యాప్తులో మరింత నాణ్యత పాటించాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నమో అయి కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్ట్‌గేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్ట్‌గేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ,ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్ట్‌గేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్ట్‌గేషన్ ఉండాలని మరియు పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతీ విష యాన్ని కూలం కషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని, ఫోక్సో, ఎస్సీ,ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జి షీట్ దాఖలు చేయా లి, రైడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల యొక్క కద లికలపై నిరంతరం నిఘా పెట్టాలని, ప్రతీ కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలని అన్నారు. దొంగ తనాల కేసుల్లో ప్రతీ రోజు కేసు చేధన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని సూచించారు. ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయా లని సూచించారు. ఎన్ఫో ర్స్‌మెంట్ వర్క్‌పై దృష్టి సారిం చాలని, ప్రతీ ఉదయం సాయంత్రం విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్‌లో అధికారులు లాడ్జిలు, మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్‌లో డాటా ఎంట్రి ప్రతీరోజు మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. సీసీ కెమెరాలను ప్రతీరోజు మానిటర్ చేయాలని, పని చేయని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని సూచించారు. వర్టికల్ వారిగా ఎంట్రీ చేసిన డాటాను నోడ్ అధికారులు ప్రతీ రోజు తనిఖీ చేయాలని కోరారు. క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతీ ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాల్లో పట్టణాలలో మరియు ప్రజలకు ,ప్రజా ప్రతినిధులకు, యువకులకు, గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, సీఐలు, ఎస్ఐలు, డీపిఓఏఓ భక్త ప్రహ్లాద్, ఐటి కోర్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయిలతోకలిసి తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్, అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు జిల్లాలో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, 16 నుండి 36 సంవత్సరాల లోపు గల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, బాక్సింగ్ పోటీలు కాగజ్‌నగర్‌లో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ పోటీలు గోలేటిలో నిర్వహించడం జరుగుతుందని, ఫుట్‌బల్, కబడ్డీ ఖోఖో వాలీబాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ అనిన జిల్లా కేంద్రంలోని సంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో క్రీడా పోటీలు నిర్వహించే ఒదుకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు అన్ని విధాల సౌక ర్యాలు కల్పించాలని అవసరమైన మైదా నాలను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే వారి నుండి వివరాలు సేకరించి 18వ తేదీ నిర్వహించన్ను సమావేశానికి పూర్తి వివ రాలతో హాజరు కావాలని అధి.కారు లను ఆదేశించారు. ఈ సమా వేశంలో పీడీలు, పీఈటిలు, జిల్లా ఒలంపిక్ ఆసన్ అధ్యక్షుడు, కార్యదర్శులు పాల్గొనాలని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్పి వైస్ చైర్మన్‌గా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కో వైస్ చైర్మన్‌గా, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి కన్వీనర్‌గా, జిల్లా ఒలంపింక్ అసోసియేషన్ అధయక్షులు, కార్యదర్శి జిల్లా విద్యాధికారి, ఇండస్ట్రీస్ జీఎం, మున్సిపల్ కమీషనర్‌లు సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి మణెమ్మ, జిల్లా పరిశ్రమల అధికారి రఘు, గోలేటి జీఎం, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లాకు మొదటి స్థానం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాగ్దేవి కొలవై ఉన్న నిర్మల్ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం కైవసం చేసుకుని జిల్లాను అగ్రస్థానంలో నిలిపిందని అన్నారు. మన జిల్లా అంచెలంచెలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని సమన్వయంతో అందరి సహకారంతో జిల్లాను ముందు వరుసలో నిలిపిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని అలాగే ప్రతి సంవత్సరం విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, 10జిపిఎ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ప్రదానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షను, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, వేసవి దృష్ట్యా జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**రెవెన్యూ విభాగమునకు సంబంధించిన రెవెన్యూ పెంపొందించుకునేందుకు దానితో పాటు ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పురపాలక శాఖ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ, నిర్వహణకు జరుగుతున్న జాప్యాన్ని తగ్గించి, పనుల వేగవంతం చేయాలని, ఆదేశించారు. శానిటేషన్ విభాగమునకు సంబంధించి రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని నీటి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి శానిటేషన్ పరంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా, కాలనీలో నీళ్లు నిలువకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కమిషనర్ సివిఎన్ రాజు, భైంసా కమిషనర్ వెంకటేషన, ఖానాపూర్ కమిషనర్ రత్నాకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ గుణాలు కలిగిన ఆరోగ్య ప్రధాయిని నీరా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణలో అబ్కారీ శాఖ నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్న తరుణంలో యువతలో దీనిపై క్రేజి ఏర్పడింది. యువత ఒకప్పుడు పబ్బుల్లో, బార్లలో వేడుకలు జరుపుకునే పద్ధతి స్వస్తి పలికి తాటి, ఈత వనాల్లోకి మారారు. దీనికి కారణం అహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి రమణీయత మధ్యన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని పొందుతున్నారు. ఇది ఆరోగ్యానికి హాని చేయకపోవడం మరో కారణం.. యువత వారి జీవితాల్లో జరుపుకునే ఆనందోత్సాహాలను తమ స్నేహితులతో కలిసి ప్రకృతి రమణీయత మధ్యనే జరుపుకోవడానికి ఇష్టపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రమైక జీవనానికి అలవాటు పడిన కర్షకులు, రైతు కూలీలు ఇతర పనివాళ్ళు పొద్దంతా కష్టించి శారీరక బడలికను మర్చిపోవడానికి తాటి, ఈత చెట్ల నుండి సహజ సిద్ధంగా వచ్చినటువంటి కల్లును తాగి వారి శారీరక శ్రమను మర్చిపోయే వాళ్ళు. ఇది ఎలాంటి అనారోగ్యానికి గురి చేయకుండా జీవన ప్రమాణాన్ని కూడా పెంచుతుందని నిరూపితమైంది. ఇది అన్ని కాలాల్లోనూ లభించే ప్రకృతి సిద్ధమైన, సహజమైన సురాపానం, తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలో ఉన్న అనేక గ్రామాల్లో ఉదయం, సాయంత్రం ఏ తాటి, ఈత తోపుల్లో చూసిన జన సందోహం జాతరలా కనిపిస్తోంది. ముఖ్యంగా తాటివనాలు ఎక్కువగా ఉన్న పెద్దంపేట్, సుద్దాల భీమారంలలో ఉదయం నుంచి మొదలుకొని సాయంత్రం వరకు కళ్ళు మండువాలు దగ్గర సందడి కనిపిస్తుంది. బయట దొరికే బ్రాండి, బీస్కీల కంటే ధర తక్కువ అయ్యేది ఇక్కడే అదే విధంగా ప్రకృతి ఒడిలో సేద తీరే అవకాశం ఉండడంతో పాటు ఈ పానీయం ఆరోగ్యానికి రక్షణగా తాటికల్లు నిలుస్తామని మన పూర్వీకులు నుండి వస్తున్న మాట. మద్యపానం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందనే భావనతో తాటి, ఈత కల్లుకు రోజురోజుకి ఆదరన పెరుగుతుంది. యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి సిద్ధంగా లభించే కమ్మని కల్లుతో సేద తీరుతున్నారు.

**-అనేక వ్యాధులను సంజీవనిగా పనిచేస్తుంది..**

ఇది జీర్ణకోశ వ్యాధులకు, కిడ్నిలో రాళ్లు ఏర్పడ్డ వారికి ఖచ్చితంగా పనిచేస్తుందని మన పెద్దలు సెలవిస్తున్నారు. పచ్చకామర్లు వచ్చిన అమ్మవారు పోసిన తెల్లకల్లు తాగించాలని డాక్టర్లు సైతం చెడుతున్నారంటే అతియోశక్తి కాదు, క్రమం తప్పకుండా తాగితే శరీరంలో ఉండే వేడిని తగ్గిస్తుందని ఇప్పటికి పెద్దలు చెబుతారు. అనేక ఆయుర్వేద మందుల్లో కొని తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. పోద్దాటి, పండుతాటి సహజ సిద్ధమైన కల్లు బాలింతలకు ఆరోగ్యాన్ని ఇస్తుందని డాక్టర్లు సెలవిస్తున్నారు.

**-అన్ని కాలాల్లో లభించే సురాపానం..**

తాటికల్లు అన్ని మాసాలు లభిస్తుంది. ఒక్కో కాలంలో దీనిని ఒక్కో విధంగా పిలుస్తారు. నాపతాల్లుగాను, పరుపుతాల్లుగాను, పండుతాల్లుగాను వ్యవహరిస్తారు. డిసెంబర్ నుండి మార్చి నెల వరకు పోద్దాటి కల్లు పారుతుంది. ఈ సమయంలో గౌడలకు ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. ఈ కల్లు అందరూ చాలా ఇష్టంగా తాగుతారు. ఏప్రిల్ నుండి జూలై వరకు పండుతాలు పారుతాయి. ఈ సమయంలో కూడా ఎక్కువ మొత్తంలో కల్లా అమ్ముడుపోయి గీత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుంటారు.

**-సుర అంటే కీటకాలకు పక్షులకు కూడా ఇష్టమే...**

చెట్టుపై పారుతున్న సురను తుమ్మెదలు, చిలుకలు గెరువంకలు, అనుక రకాల కీటకాలు ఎంతో ప్రియంగా ఆస్వాదిస్తాయి. హిందూ సాంప్రదాయంలో అనేక పండుగలో దీనిని సేవిస్తారు, ఈ సురను దేవతామూర్తులకు నైవేద్యంగా వాడుతారు. ఋషులు, మునులు ఆహారం లభించని సమయాల్లో ఈ సురను సేవించి వాళ్ళని నానుడి. సురగా ఉన్నప్పుడు తాగితే ఏ హాని ఉండదు. చెట్టుపై నుండి విప్పిన తర్వాత కొన్ని గంటలకు అది కల్లుగా మారుతుంది. అప్పుడు మాత్రమే నిషాను కలిగిస్తుంది.



# రామగుండం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం నియోజక వర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని జవహర్‌లాల నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైదానంకు వచ్చే వారు మైదానం వద్ద ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసిన క్రమంలో చోరీలు జరుగుతుండటంతో స్థానిక వాకర్స్ టీం, క్రీడాకారులు సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని విన్నవించడంతో, వెంటనే సిసి కెమరాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### ఎమ్మెల్యే పరామర్శ

స్థానిక పరుశరాంనగర్‌కు చెందిన బోయిని మల్లేష ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శుక్రవారం ఆయన ఇంటికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, బాలరాజ్‌కుమార్, సిఐ ప్రసాద రావు, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణ దాసు మారుతి, బొడ్డు ర వీందర్, జెవి రాజు, కలువల సంజీవ్, నీరటి శ్రీనివాస్, వడ్డెపల్లి శంకర్, ఐ.సత్యం, దాసరి శ్రీనివాస్, జడ్సన్ రాజ్, బెందే నాగభూషణ్ గౌడ్, శ్రీధర్, పుర్మ శ్రీనివాస్, నామని శ్రీనివాస్, నీడ రమేష్, సురేష్, వాకర్స్ టీం సభ్యులున్నారు.

# పోటీల్లో పాల్గొనే వారు ఎంపిడిఓల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలి

**- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ, యువకులు ఎంపిడిఓ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ కప్ 2023ను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలను మండల స్థాయిలో మే 15 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు, మండల స్థాయిలో నిర్వహించి పోటీలకు అదనంగా స్విమ్మింగ్, బ్యాట్మెంటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్; మ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ పోటీలను మండల స్థాయిలో విజేతలైన టీంలకు జిల్లా స్థాయిలో మే 22 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మాత్రమే నిర్వహించే అదనపు క్రీడా పోటీలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులను మండల స్థాయి నుంచి సెలెక్షన్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన టీమ్‌లను అన్ని అంశాలలో క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో మే 28 నుంచి 31 వరకు నిర్వహించి పోటీలకు పంపడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలకు అదనంగా రాష్ట్ర స్థాయిలో లాన్ టెన్నిస్, షూటింగ్, జిమ్నాస్టిక్స్, ఆర్చరీ, హాకీ క్రీడల్లో ఎంపిక చేసిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలకు పంపుతామని కలెక్టర్ తెలిపారు. 15 నుంచి 36 సంవత్సరాల వయస్సు కలిగి పోటీలలో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ, యువకులు, ఎంపిడిఓల వద్ద పూర్తి వివరాలతో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కన్న కూతురుని చంపిన కసాయి తండ్రి అరెస్టు

**- నిందితున్ని పట్టుకోవటంలో పోలీసుల కృషి అభినందనీయం**

**- సిఐ సతీష్**

*మంథని - ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్న కూతురిని గొడ్డలితోనరికి చంపిన కసాయి తండ్రి గుండ్ల సదయ్యను శుక్రవారం మంథని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మంథని మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య ఈనెల 11న తన కన్న కూతురు రజిత(10) సంవత్సరాల కూతురును గొడ్డలితో నరికి చంపిన తరువాత అదే గ్రామానికి చెందిన దూపం శ్రీనివాస్‌అనే వ్యక్తిపైన గొడ్డలితో దాడిచేశాడు సమాచారం అందుకున్న వెంటనే మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ సంఘటన స్థలానికి వెళ్లి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం అరెస్టు చూపిన మంథని సిఐ సతీష్ మాట్లాడుతూ భట్లుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య కూలీపని చేసుకుంటూ జీవిస్తున్నాడని అతని బార్య శ్రీలత 4,9,2022న కుటుంబ కలహాలతోనే ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆయన తెలిపారు. సదయ్యకు ఇద్దరు పిల్లలు కాగా కొడుకు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా అతను సంపాదించిన డబ్బులతో మద్యం తాగుతూ జల్సాలకు పాల్పడేవాడని కొంతకాలంగా కొడుకు అంజి తన అవసరాలకు డబ్బునుఅడిగితే ఇవ్వటం లేదని కక్షపెంచుకున్న సదయ్య కొడుకు బయటకు వెళ్లిన తరువాత ఇంట్లో ఒంటిరిగా ఉన్న కూతురు రజితను గొడ్డలితో నరికి చంపివేశాడని తరువాత అవేశంగా పక్కనే ఉన్న కిరాణ దుకాణంకు వెళ్లి తనకు మందు తాగటానికి ఇవ్వాలని అడుగగా ఇవ్వకపోవటంతో అతనిపైన గొడ్డలితో దాడిచేశాడని ఆయన తెలిపారు. అప్పుడే అక్కడికి వచ్చిన కొడుకు అంజి తండ్రిచేతిలో గొడ్డలిని చూసి భయపడి ఇంట్లోకి వెళ్లేసరికి చెల్లులు రజితను చంపిన విషయం తెలుసుకున్నాడని గట్టిగా అరిచే సరికి కొడుకు పైన దాడికి రావటంతో తప్పించుకున్నాడని సిఐ తెలిపారు. మృతురాలు మేనమామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితునిపైన కేసు నమోదు చేశామని అదేవిధంగా కిరాణదుకాణం యజమాని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ జరిపి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితుడు గతంలో ఇదే గ్రామానికి చెందిన రాజేష్ అనేవ్యక్తి పైన దాడిచేసిన సంఘటనలోకేసు నమోదైనదని ఆయన తెలిపారు. సంచలనం సృష్టించిన హత్యకేసులో నిందితున్ని పట్టుకోవటంలో చాకచక్యంగా వ్యవహారించిన మంథని ఎస్సై వెంకటేశ్వర్, రామగిరి ఎస్సై రవిప్రసాద్, ఎఎస్సై మల్లేశం, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణనాయక్, కానిస్టేబుళ్లు సురేందర్, కిరణ్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్‌తో పాటు హోంగార్డులను సిఐ అభినందించారు.

# సమస్యసాధన కోసం ఐకెపి వివోఏల పోస్టుకార్డుల ఉద్యమం

*మంథని - ప్రభాతవార్త*

తమ సమస్యల సాధనకోసం ఐకెపి వివోఏలు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వివోఏలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావులకు పోస్టుకార్డులు వేసి తన నిరసనను తెలిపారు. ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ వివోఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 26రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా పరిగణించి వారికి రూ.26వేలు వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆర్ల సందీప్, ఏల్పుల సురేశ్, గొర్రెంకల సురేష్, మంథనపి లింగయ్య,వివోఏలు చందు, రవి, రాజశ్రీ, మమత, స్వప్న, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన కోట శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, నిరుపేద కుటుంబమైన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల దృష్టికి పలువురు తీసుకెళ్లగా, స్పందించిన బొద్దుల సహాయం అందించాలని సూచించారు. శుక్రవారం కెసిఆర్ సేవా దళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్ ఆధ్వర్యంలో మృతుని ఇంటికి వెళ్లి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకుడు కోట సురేందర్, కోట ఓదెమ్మ, శంకరమ్మ తదితరులున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన ఇన్ మాస్టర్లను శాప్‌లో నమోదు, వారి వ్యక్తిగత వివరాలను శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు, వారి ఆరోగ్య వివరాలు, మెడికల్ హిస్టరీ తదితర వివరాలను ఏ విధంగా శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీని ద్వారా ఏరియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుని పూర్తి వివరాలు అత్యంత సులభంగా తెలుసుకోవచ్చని, ఎక్కడి నుంచైనా పొందవ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం ఐటి హరి ప్రసాద్, ఫారెస్ అధికారి అభిలాష్, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, ఈఈ దుర్గాప్రసాద్, సంక్షేమాధికారులు హనుమంత రావు, గణేష్, ఫిరోజ్ ఖాన్, రవీందర్ తదితరులున్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

*నర్సింహులపేట, మే 12, ప్రభాతవార్త*



కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లవేళల అందుబాటులో ఉంటామని డోర్నకల్ కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం శివారు రూప్లా తండాకు చెందిన పార్టీ నాయకులు నరేష్ తండ్రి మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్, పెద్దనాగారం స్టేజి సర్పంచ్ సోమిరెడ్డి నాయకులు రామకృష్ణ, వెంకన్న, మహబూబ్ ఖాన్, రెడ్యా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ వర్కింగ్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు యం.డి అక్బర్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఆర్కే-1 గని మీద గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి డైరెక్టర్ బలరాం నాయక్ ఈ మధ్యకాలంలో కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించడం చాలా అభినందనీయం అని, కావున అధికారులు పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సమస్యలు పరిష్కారం చేయనట్లయితే ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే ఆర్కె-1ఏ గని మూసివేతకు దగ్గర్లో ఉన్నందున యాక్టింగ్ చేస్తున్న కార్మికులందరికి ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్వార్టర్‌లు లేని కార్మికులకు అందరికి 10శాతం హెచ్ఆర్ఏ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ సురమళ్ళ వినయ్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేకే గనిని సందర్శించిన ఏఎస్ఓ

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా నూతన ఏఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ శుక్రవారం కేకే 5 గనిని సందర్శించారు. అనంతరం రక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి యాజమాన్యం ప్రధాన లక్ష్యమన్నారు. విధి నిర్వహనలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించడం వల్లనే ప్రమాదాలు జరగవు అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తేనే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రక్షన కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు ఉద్యోగులకు రక్షణ సూత్రాలపై అవగాహన పెంచాలని తెలిపారు. ప్రమాదాలు లేని సమస్తగా అధికారులు ఉద్యోగులు అంకితభావంతో కలిసికట్టుగా పనిచేయాలన్నారు. యాజమాన్యం ర్క్షనకే పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణ అధికారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గని ఇంచార్జి మేనేజర్ శ్రీకాంత్, రక్షణ కమిటీ సభ్యులు కొత్త తిరుపతి కంది శ్రీనివాస్, సాతిని రాజేందర్, సదయ్య, సోమిశెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

## -మల్యాల తహశీల్దార్ సుజాత

మల్యాల, ప్రభాత వార్త:



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన భాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మల్యాల తహశీల్దార్ సుజాత అన్నారు. మల్యాల తహశీల్దార్ ఛాంబర్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటిజన్స్ పిలుపు ద్విమాస పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ పిలుపు ప్రత్యేక ద్విమాస పత్రికలు వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహనకు దర్పణులుగా ఉన్నాయన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు సీనియర్ సిటిజన్స్ కు చేస్తున్న సేవలను మల్యాల తహశీల్ధార్ సుజాత అభినందించారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల మాజీ అధ్య క్షుడుగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను అహర్నిశలు ఉద్యోగుల పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులైన వృద్ధులను నిరాదరిస్తే ట్రిబ్యునల్ ఛైర్మన్ ఆలయ ఆర్డీవో కు 3 నెలల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే అధికారం వయో వృద్ధుల సంరక్షణ చట్టంలో ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సిఎం కేసీఆర్ వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలు సీనియర్ సిటిజన్స్ కు భరోసా నిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సీనియర్ల సిటిజన్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు ఎండి. యాకుబ్, కోశాధికారి వెలముల ప్రకాష్, మల్యాల నాయబ్ తహశీల్ధార్ అరుణ్ కుమార్, గిర్ధావర్ రాజేందర్ రావు, జిల్లా, డివిజన్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం ప్రజాపంథ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికై ఈ నెల 15న జిల్లాకేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంవత్సరంలో 200 పనిదినాలు కల్పించాలని, పని ప్రదేశంలో మంచినీరు, నీడ, మెడికల్‌కిట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత నవీన్, నిమ్మగడ్డ సత్యం, లకావత్ బీమా, ఎండి రియాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికిమోక్షమెప్పుడో...

ముస్తాబాద్, ప్రభాతవార్త :

చిప్పలపల్లి గ్రామం నుండి గోపాల్‌పల్లెకు వెళ్ళే ప్రధాన రహదారిలో గల మానేరు కెనాల్‌పై గల కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ రోడ్డు వేసి ఏళ్ళు గడుస్తున్నా కెనాల్‌పై కల్వర్టు మాత్రం మోక్షం కలగడం లేదు. వాహన దారులు డబుల్ రోడ్డుపై ప్రయాణిస్తూ మూల మలుపు దాటగానే ఆకస్మికంగా సింగిల్ రోడ్డుతో కూడిన కల్వర్టు ఉండడం కల్వర్టుకు ఇరువైపుల ప్రహారీ ఎత్తుగా లేకపోవడం సరైన సూచికల బోర్డులు కడూ లేకపోవటంతో ప్రయాణికులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఎల్లారెడ్డిపేట్, గంభీరావుపేట, తంగళపల్లి మూడు మండలాలకు లింక్ రోడ్డు కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఇకముందు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డబుల్ రోడ్డుకు తగ్గట్లుగా నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

# చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఆలి భాయ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో రోడ్డుపై కూరగాయలు అమ్ముకునే 20 మంది మహిళలకు బీఆర్ఎస్ నాయకులు కుంభాల రాజేశ్, బోనగరి శ్రావణ్, చుంచుల వెంకటేష్‌లతో కలిసి గొడుగులు అందించారు అని తెలిపారు.

# నర్సుల దినోత్సవం సందర్బంగా ఘనంగా నర్సులకు సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఏ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకైనా నర్సులు వెన్నుముకగా ఉంటారు. అవసరమైన సేవలను అందించడం, రోగుల సంరక్షణ, భద్రతను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మానవీకరించడంలో వారు కీలక పాత్ర పోషిస్తారు. కరోనా కష్టకాలంలో కరోనా మహమ్మరిని దిక్కరిస్తూ ఆత్మస్థైర్యంతో అంకితభావంతో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన వారికి అభినవ స్వచ్చంద సేవా వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ అధ్యక్షతన నర్సుల దినోత్సవం సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని అభినవ సమ్మర్ కోచింగ్ క్యాంప్ సెంటర్‌లో పద్మ, నవిత, స్రవంతి, పద్మ నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలారపు అక్షయ, కాసం, భాస్కర్, కొంకుముట్టి సత్యనారాయణ, సాహితి, అనూష, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన జింక సంపత్ కుమారుడి వివాహం, మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి గణేష్ రెడ్డి వివాహం శుక్రవారం జరుగగా వారి వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇదిలా ఉండగా పోతిరెడ్డిపల్లిలో చెపురి శ్రీనివాస్ కుమారుడు సాయి విందు కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సర్పంచ్ కొల్లూరు సంధ్య బాపు రావు, నేతలు పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మోటం వెంకటేష్, కుమార్, ఉడుత కుమార్, వెంకటేష్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు

## ఎస్ఐ అనిల్ యాదవ్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:



ఎస్ఐ అనిల్ యాదవ్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర యాదవ హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.... జగిత్యాల ఎస్ఐ గా పనిచేస్తున్న అనిల్ యాదవ్ ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బలహీన వర్గాలకు చెందిన వాడని ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా సస్పెండ్ చేయడం బాధాకరమని వారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతి అవుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి అనిల్ యాదవ్ సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కోర్కల్ గ్రామంలో సర్పంచ్ వరలక్ష్మి స్వామి ముఖ్య అతిధిగా హాజరై కంటి వెలుగు ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన మాడుగుల రాజిరెడ్డి (55) అప్పుల బాధతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య ఉమ శుక్రవారం రోజున ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, భార్య ఉన్నారు. ముగ్గురు కూతుర్ల వివాహాల అనంతరం అయినటువంటి అప్పును తీర్చలేక దిగులుచెంది ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు భార్య ఉమ తెలిపింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## సిఎం క్రీడా కప్‌కు ధరఖాస్తులు ఆహ్వానం

నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో నిర్వహించే ముఖ్యమంత్రి కప్ క్రీఢలకు మండల స్థాయినుండి ఆసక్తి కలిగిన క్రీడాకారులు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ఎంపిడిఓ శేషాద్రీ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండల స్థాయిలో ఈ నెల 15 నుండి 17వ తేది వరకు క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కప్‌లో పోటీ క్రీడలు 5 రకాలు ఉంటాయని, అందులో (1) అథ్లేటిక్సు ( మెన్/ఉమెన్) (2) పుట్‌బాల్ మెన్ మాత్రమే (3) కబడ్డీ ( మెన్/ఉమెన్) (4) వాలిబాల్ ( మెన్/ఉమెన్) (5) ఖోఖో ( మెన్/ఉమెన్) పోటీలు ఉంటాయన్నారు. అసక్తి కలిగిన క్రీడాకారులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తులు ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

# బైక్ కొనివ్వలేదని ఆగిన పెళ్ళి

### -- బైక్ కొనిచ్చి పెళ్ళి జరిపించిన ఎమ్మెల్యే డా. రసమయి

### -- ఆడబిడ్డ కన్నీళ్ళు తుడిచిన పేదోళ్ళ పెద్దన్న రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బైక్ కొనివ్వ లేదని ఓ పెళ్ళి కొడుకు ఏకంగా పీటల మీద పెళ్ళినే ఆపేసి పెళ్ళి కూతురుకు కన్నీళ్ళు పెట్టించిన సంఘటన శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ బాధాకరమైన సంఘటనను కళ్ళారా చూసి చలించిపోయిన మంచి మనస్సున్న మారాజు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆగిపోయిన పెళ్ళి జరిపించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శంకరపట్నం మండలం అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మి మల్లయ్య కూతురు అనూష వివాహం సైదాపూర్ మండలం వెన్నంపల్లి యువకుడితో ఇటీవల కుదిరింది. కట్నం కింద రూ. 5 లక్షలతో పాటు బైక్ ఒప్పుకున్నారు. అమ్మాయి తల్లిదండ్రులది నిరుపేద దళిత కుటుంబం అయినప్పటికి అప్పోసొప్పో చేసి పెళ్ళికి ముందే రూ. 5 లక్షలు ముట్టజెప్పారు. శుక్రవారం కేశవపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహం జరగాల్సి ఉండగా ఆశీర్వదించడానికి ఎమ్మెల్యే రసమయి ఫంక్షన్ హాల్‌లో అడుగు పెట్టారు. పెళ్ళి బాజా మొగాల్సిన పచ్చని పందిట్లో వధువు వరుడి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం దర్శనమిచ్చింది. దీంతో నాకు బైక్ కొనిస్తేనే అమ్మాయి మెడలో తాళి కడుతాను లేకపోతే వెళ్ళిపోతాను అంటూ పెళ్ళి కొడుకు భీష్మించడంతో పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యాంత మయ్యారు. ఈ బాధకరమైన సంఘటనను కళ్లారా చూసిన ఎమ్మెల్యే రసమయి పెళ్ళి కొడుకుతో మాట్లాడి నచ్చజెప్పి బైక్ నేను కొనిస్తాను అంటూ లక్ష రూపాయల నగదును పెళ్ళి కొడుకు తండ్రి చేతిలో పెట్టాడు. దీంతో పెళ్ళికి అంగీకరించిన వినయ్ అనూష మెడలో తాళి కట్టడంతో కథ సుఖాంతం అయ్యింది. రసమయి స్వయంగా దగ్గరుండి పెళ్ళి పనులు అన్ని చూసుకుంటూ తోబుట్టువు లాంటి చెల్లెలి పెళ్ళికి కట్నంగా బైక్ కొనిచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంచి తనానికి మారు పేరుగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న మీరు పదికాలాల పాటు చల్లగా బతకాలి సారూ అంటూ అమ్మాయి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రసమయి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్తాయాత్రను తరలిరండి

### -- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఈనెల 14 న కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి లో శుక్రవారం నిర్వహించిన అభయాంజనేయ, కాశీవిశ్వేశ్వర విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాల సందర్భంగా హజరైన్నారు. అనంతరం స్థానికంగా భక్తులతో మాట్లాడుతూ.... కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో దేవాలయాలు నిర్మించే బాధ్యతలను నిర్వర్తించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. నిర్మాణంలో పాలుపంచుకున్న దాతలందరికి ఆలయ కమిటికి ధన్యవాదములు తెలిపారు. బండి సంజయ్‌ను శాలువాలతో సన్మానించారు. కమిటి చైర్మన్ మేడిపల్లి జనార్ధన్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నీలం రాంరెడ్డి, బూట్ల శ్రీనివాస్, పింగిళి కృష్ణారెడ్డి, నీలం రాంరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వెంకటేశం, చైతన్య, సంపత్, బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, సీనియర్ నాయకులు నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, సుగుణాకర్, బండి స్వామి, శ్రీధర్, చందు, అరవింద్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్

### పార్టీలో చేరిన పట్టణ రజక సంఘం నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పెద్దింటి రాజుఈసి మెంబర్లు బోరగల రాజేశం,బోరగల రాజేష్,మరిపెల్లి రాజుగంగారం,గంగాధర్,గంగరాం,శ్రీనివాస్,రవి,లక్ష్మణ్,రాజేష్,రాజేంధర్,ం రాజయ్య,తదితరులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,టెంపుల్ డైరెక్టర్ మరిపెల్లి నారాయణ,కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్,మేక పద్మావతి,పవన్‌లు పాల్గొన్నా


## బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది ఓ వృద్ధురాలు.పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి.ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన తక్కల నరసవ్వ గత కొంత కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.దాంతో జీవితంపై విరక్తి చెంది వారింటి సమీపాన గల వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలు కుమారుడు కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

## పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అంతర్గాం ముదిరాజ్ సంఘం వారి పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేసి,ముదిరాజ్ సంఘం వారికి,సభ్యులకు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ బోనగిరి నారాయణ, ఉపసర్పంచ్ నామ శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి చిన్నవేణి సురేష్,ముదిరాజ్ కులస్తులు చేన్నవేణి శంకర్,అంజయ్య,బొంతల జలేంధర్,అన్నవేని నరేష్,వీరవెని సాయి,ముదీరజ్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, మే12, ప్రభాతవార్త



డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవనంలో శుక్రవారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి పూలేందర్, కోశాధికారిగా బైరి లక్ష్మినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధానకార్యదర్శి అలువాల రామకృష్ణ, కోశాదికారి పెండెం రమేష్‌ల సమక్షంలో ఎన్నికల అధికారులుగా డాక్టర్ చందా మల్లయ్య విశ్రాంత తహశీల్దారు చిలుకమారి రాంచంద్రయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కూరపాటి వెంకటేశ్వర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శంకర్, బుధారపు శ్రీనివాస్, కందగట్ల సోమశేఖర్, ఈశ్వర్, మోహన్, భాస్కర్, శ్రావణ్, సంతోష్, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

**- టీపీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్**

**- డీఎఫ్ఓకు వినతి పత్రం అందజేత**



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని టీపీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. శుక్రవారం డీఎఫ్ఓకు రాష్ట్ర నాయకులు లంకా రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షులు బైరి సోమేష్‌లతో టీపీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ విడుదల చేయాలని సంఘం పోరాటాలను నిర్వహించడం మూలంగా సీసీఎఫ జనవరి నెలలో విడుదల చేస్తామని చెప్పి హామీ ఇచ్చారన్నారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ లబ్దిదారులకు బోనస్ డబ్బులు అందలేదన్నారు. ప్రభుత్వం అటవీ శాఖ మంత్రి ఇస్తున్నట్లు హడావిడి చేసి మళ్లీ నెలలు గడుస్తున్నా ఇంకా ఖాతాల్లో జమ కాకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే బోనస్ డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కన్నుగుట్ట గ్రామానికి చెందిన నల్ల సతీష్ అనే యువకుడు ఊపిరితిత్తుల వ్యాధి బారినపడ్డాడు. ఈవిషయమై గ్రామస్తుల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అతన్ని పరామర్శించారు. సతీష్ కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న బలరాం సామాజికభావంతో తనవంతు ఆర్థిక సాయం చేశారు. ఏదైనా దవాఖానాలో వైద్యం చేయించుకోమని కాలం కలిసి వస్తే ఎలాంటి వ్యాధి అయినా నయం కావచ్చుని మనో ధైర్యాన్నిచ్చారు. వీరితో ఎంఆర్‌పీఎస్ నాయకులు కుడాల స్వామి, అశోక్, నల్ల చిన్ననయ్య, మదుకర్, ఆశన్న, రాజేందర్, ఆడేల్లు,రాజేందర్ పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి ఆర్థిక సాయం అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఉమ్రి గ్రామంలో నిరుపేద మహిళ ఉర్మిళ-గోపిల వివాహానికి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూర్ణచందర్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పూర్ణచంద్రనాయక్ మాట్లాడారు. తల్లిలేని ఉర్మిళ్లకు ఉరంతా కలిసి ఘనంగా వివాహం జరపడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్ సర్దార్‌సింగ్, గులాబ్‌సింగ్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు బాబా టైగర్ చౌహాన్, ఉట్నూర్, ఉమ్మడి సర్పంచులు, పూర్ణ చందర్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన మాదుగుల రాజిరెడ్డి (55) అప్పుల బాధతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య ఉమ శుక్రవారం రోజున ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, భార్య ఉన్నారు. ముగ్గురు కూతుర్ల వివాహాల అనంతరం అయినటువంటి అప్పును తీర్చలేక దిగులుచెంది ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు భార్య ఉమ తెలిపింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని 15వ తేదీన ప్రారంభం కాబోయే క్రీడలకు సంబంధించిన క్రీడా మైదానాన్ని శుక్రవారం ఎంపీపీ రాథోడ్ సజన్, ఎంఆర్ఓ పవన్‌చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఎంఈఓ భూమారెడ్డి, పీఈటీ అఖిల్‌లు కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. జరగబోయే క్రీడలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని చర్చించుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఎన్నో గ్రామ పంచాయతీల పరిధిలో నుంచి వచ్చే క్రీడాకారులకు ఇక్కడ ఉండే సిబ్బందికి సరైన సదుపాయాలు అందించాలని కోరారు.

## అరుగుల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన అరుగుల శ్రీనివాస్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితంలో డాక్టరేట్ ప్రదానం చేసిన సంగతి తెలిసింది. శుక్రవారం డాక్టరేట్ పొందిన అరుగుల శ్రీనివాస్‌కు రుయ్యాడి గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, గ్రామస్తులు,మాజీ విజయ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి, గ్రామ సర్పంచ్ పుండ్రు పోతారెడ్డి, శ్రీనివాస్ తండ్రి పొచ్చన్న, సత్యనారాయణ సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జమాయితుల్ ఉలమా ఆధ్వర్యంలో దుర్గం ట్రస్ట్ చైర్మన్‌కు సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా జమియాతుల్ ఉలమా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్‌కు ముస్లింలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గం ట్రస్ట్ సేవలు అభినందనీయమని, కులమతాలకు అతీతంగా ఆపద సమయంలో అందరిని ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఖైసర్ పాషా, అహ్మద్, హాఫిజ్ రియాజ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీలో ఎల్లయ్య సత్తవ్వ చిన్న కూతురి వివాహం శుక్రవారం నిర్వహించారు. ఈవివాహానికి ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్య జాన్సన్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఆడపిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన ప్రతి ఒక్కరికి పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని షీ టీమ్ ఇన్‌చార్జి ఏఎస్సై సునీత అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఓషన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో విద్యార్థులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు, 1930 నంబర్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, గుడ్‌టచ్, బాడ్‌టచ్, క్యూఆర్ కోడ్, ఫోక్స్ యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపక్కతండా గ్రామానికి చెందిన డిగ్రీ కళాశాల లెక్చరర్ తగ్రే ప్రతాప్ సింగ్ తండ్రి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పార్డి(బి) గ్రామానికి చెందిన రాథోడ్ రాంచందర్ పెద్దకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట అజయ్, మనోజ్, సచిన్, ప్రశాంత్, పవన్ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి మండలంలోని రామకృష్ణ కాలనీలో నిర్మిస్తున్న గంగా భవాని దేవాలయం నిర్మాణానికి 50 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మీసాల అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

**... మండల ఇంచార్జి ఏవో జి. రామకృష్ణ**
**... డబ్బా గ్రామంలో ఆయిల్‌పామ్ మొక్కల సందర్శన**



చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :

ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని, ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపాలని చింతల మానేపల్లి ఇంచార్జి మండల వ్యవసా యాధికారి జి. రామకృష్ణ అన్నారు. శుక్రవారం చింతలమానేపల్లి మండలం లోని డబ్బా గ్రామంలో మజర్ అనే రైతు సాగుచేసిన ఆయిల్‌పామ్ పంట సాగును ఆయన పరిశీలి ఆయిల్‌పామ్ సాగు, యాజ మాన్యంపై అవగాహన కల్పించి ఆయిల్‌పాం సాగుపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సీజన్‌లో ఎక్కువ సంఖ్యలో రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు చేసేందుకు ముందుకు రావాలని, ఈ సంవత్సరం ప్రతీ క్లస్టర్‌లో వెయ్యి ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయాలనే జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని అన్నారు. రైతులు ఆయిల్‌పామ్ పంట ఒకసారి వేసుకుంటే 25 సంవత్సరాల వరకు దిగుబడి వచ్చి రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రైతులు ఆయిల్‌పామ్ పంటసాగుపై దృష్టి పెట్టాలని ఆయిల్‌పామ్ సాగుతో మంచి ఆదాయం పొంద వచ్చని అన్నారు. రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత అది . కారులను సంప్రదించాలని అన్నారు. ఉద్యాశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఆయిల్‌పాం సాగువల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీ సౌర్యం కల్పిస్తుందని ఒక మొక్క రూ. 20లభిస్తుందని అంతర పంటల సాగుకు ఎరువులు నిమిత్త ఎకరాకు రూ. 4,200 చొప్పున నాలుగేళ్ల వరకు రూ. 16,800 నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని వివరించారు. అర్హులైన రైతులకు 80 నుండి 100 శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజేశ్వర్, విజయ్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని సన్మానించిన బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



పదో తరగతి ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానం రావడంతో సచివాలయంలో అటవీ పర్యావరణ, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్‌తో బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ మాట్లాడారు. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి విద్యార్థులకు అభి నందనలు తెలిపారు.విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్యంతో గొప్పగా ఉండాలి

**- వ్యక్తిత్వ వికాస నిపుణులు ధర్మపురి వెంకటేశ్వర్లు**

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





విద్యార్థులు పెట్టుకొనే లక్ష్యం గొప్పదై ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, ఉపాధ్యాయులు ధర్మపురి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డీఆర్సి లో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ కేంద్రంలో శుక్రవారం ఆయన విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయిం చుకోవడం, ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సమయ పాలన, మెమోరీ టిప్స్, కెరీర్ గైడన్స్ అంశాలపై అవగాహన కల్పించారు. పీపీటి ద్వారా లక్ష్య సాధనకు అవసరమయ్యే ప్రణా ళికలను వివరించారు. గొప్ప వ్యక్తుల విజయాలను చెప్పారు. లక్ష్య సాధన అమ్మానాన్నలు గర్వపడేలా ఉండాలని సూచించారు. ఆత్మ విశ్వాంసం, పట్టుదల, దృఢసంకల్పంతో విసయాలను అందుకొని విలువలతో కూడిన వ్యక్తిగా ఎలా ఎదగాలో అవగాహన కల్పించారు. మనలో ఉన్న శిల్పాన్ని చెడును తొలగించుకొని వెలికి తీయా లన్నారు. సవాళ్లను ఎదొర్కొనే టిప్స్ వివ రించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో శిక్షణ నిర్వా హక కోఆర్డినేటర్ కటుకం మధూకర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ సత్యనారాయణ, తిరుపతయ్య, రాజ్‌కమ లాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల స్పందనలు వినిపించారు.

# అదనపు ఎస్పీకి ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అతి ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావును సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.పట్టణంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

**- జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్**

వాంకిడి, ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామంలోని కొట్రంగే రాంచందర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు కాళ్లు విరిగి ఆపరేషన్ అయి నడవలేని స్థితిలో ఉండడంతో శుక్రవారం జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం తరపున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే రాంచందర్ ఇంకా ఒక్క ఆపరేషన్ చేయాల్సి ఉందని చెప్పడంతో వైద్య అధికారులతో మాట్లాడి ఆపరేషన్ చేపించే విధంగా కృషిచేస్తానని, ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దిన్‌కర్, సీఐటియూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ఉప సర్పంచ్ సాగర్, బీఆర్‌ఎస్ నాయకులు రాజ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ మల్లికార్జున్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం మండలంలోని రహపల్లి నుండి కొత్తరహపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో రెండో కల్వర్ట్‌లకు భూమిపూజ చేశారు. అనంతరం చిలాటిగూడ గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న కాలువకు బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే తరువాత ప్రతి గ్రామానికి రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరి మంగ పెంటయ్య, సర్పంచ్‌లు పెద్దపల్లి శ్రీనివాస్, మహేష్ పోశయ్య, రమేష్, నరహరి, గురు,నగేష్, ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

# కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మలి కార్జున్, జడ్పిటిసిల ఫారం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని ఈదులవాడలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చినటువంటి వృద్ధులకు డాక్టర్ల బృందంచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఈదుల వాడ సర్పంచ్ భూసి భీమేష్, ముషీర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కౌటిల్య, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.